జీవశాస్త్రంలో ఆధునిక ధోరణులు

సస్య ప్రజననం

1. జన్యుశాస్త్ర పరంగా మొక్కల అభివృద్ధిని ఏమంటారు?

జ. సస్యప్రజననం

2. ఓ మొక్కలో వాంఛిత లక్షణాలను ఎంచుకొని వాటిని బదిలీ చేయడం లేదా అలాంటి వాంఛిత లక్షణాలున్న మొక్కల సంఖ్యను పెంచడాన్ని ఏమంటారు?

జ. సస్య ప్రజననం

3. సస్య ప్రజనన పద్ధతులు?

జ. పురస్థాపనం, వరణం, సంకరణం, ఉత్పరివర్తనం, బహుస్థితికం

4. ఓ ప్రాంతంలో పెరగని మొక్కలను వేరేప్రాంతం నుంచి తీసుకుని వచ్చి ప్రవేశపెట్టడాన్ని ఏమంటారు?

జ. పురస్థాపనం

5. ఏదైనా కొత్త వాతావరణంలో ప్రవేశపెట్టిన కొత్త మొక్క ఆ వాతావరణానికి అలవాటు పడడానికి పట్టే సమయాన్ని ఏమంటారు?

జ. వాతావరణ అనుకూలత

6. రైతు వాంఛిత లక్షణాలున్న మొక్కల నుంచి, విత్తనాలను ఎంచుకొని తర్వాత పంటకు వాడడం సహజంగా జరిగితే దాన్నేమంటారు?

జ. సహజవరణం

7. మానవుని ప్రమేయం వల్ల మొక్కల ఎంపిక జరిగితే దాన్నేమంటారు?

జ. కృతకవరణం

8. కృతక వరణంలోని రకాలు ?

జ. 1) విశాల వరణం 2) శుద్ధవంశ వరణం 3)క్లోనల్ వరణం

9. రైతులు చాలా కాలం నుంచి అవలంభిస్తున్న పద్ధతి ?

జ. విశాల వరణం

10. కేవలం బాహ్య స్వరూపానికి మాత్రమే ప్రాముఖ్యతనిచ్చి మొక్కలను ఎన్నుకునే పద్ధతి?

జ. విశాల వరణం

11. చాలా సంఖ్యలో విడి మొక్కలను ఎన్నుకుని, వాటి సంతతిని ఒక దానితో ఒకటి పోల్చి, ఉన్నతమైన సంతతిని కాపాడి వాటిని కొత్త రకంగా దాచిపెటడాన్నేమంటారు?

జ. శుద్ధవంశ వరణం

12. విశాల వరణం, శుద్ధవంశ వరణం ఏ సంపర్క విధానం ద్వారా సఫలీకృతమయ్యాయి?

జ. స్వపరాగ సంపర్కం

13. తల్లి మొక్క నుంచి శాఖీయోత్పత్తి ద్వారా, జన్యుపరంగా ఒకేలా ఉండే మొక్కల ఉత్పత్తి?

జ. క్లోనల్ వరణం

14. శాఖీయోత్పత్తి ద్వారా ప్రత్యుత్పత్తి జరిపే మొక్కల్లో ఎంతో లాభసాటిగా ఉండే పద్ధతి?

జ. క్లోనల్ వరణం

15. వాంఛిత లక్షణాలున్న పురుష మొక్కల్లోని పుప్పొడిని, స్త్రీ మొక్కలోని కీలాగ్రం మీద చల్లి పరాగ సంపర్కం జరపడాన్ని ఏమంటారు?

జ. సంకరణం

16. ఓ జీవిలో అకస్మాత్తుగా, అనువంశికంగా వచ్చే మార్పులను ఏమంటారు?

జ. ఉత్పరివర్తనాలు

17. ఉత్పరివర్తనాలు రసాయనాలు, వికిరణాల వల్ల ప్రేరేపితం కాని వాటిని ఏమంటారు?

జ. మ్యూటాజెన్‌లు

18. క్రోమోజోమ్‌ల సంఖ్యను తెలపడానికి వాడే పదం?

జ. స్థితికం

19. క్రోమోసోముల ప్రమాణం?

జ. 'X'

20. శాఖీయ కణాల్లో క్రోమోసోముల స్థితి?

జ. 2X(ద్వయస్థితి)

21. ద్వయ స్థితి(2X) నుంచి క్రోమోసోముల సంఖ్యలో ఒకటి తగ్గడం లేదా పెరగడాన్నేమంటారు?

జ. ఎనుప్లాయిడ్

22. ఏ మొక్కలోనైనా రెండు కంటే ఎక్కువ క్రోమోసోముల జట్లు ఉన్నట్లయితే ఆ మొక్కను ఏమంటారు?

జ. బహుస్థితికం

23. ఏ విధమైన శాస్త్రీయ నైపుణ్యం అవసరం లేకుండా ప్రకృతిలో బహుస్థితికాలు ఏర్పడితే వాటిని ఏమంటారు?

జ. ఆటోప్లాయిడ్స్

24. మొక్కల్లో ఏ రసాయనాన్ని ఉపయోగించి బహుస్థితికాన్ని ప్రేరేపించొచ్చు?

జ. కాల్చిసిన్

25. ఏ ప్రజనన పద్ధతి ద్వారా విత్తనాలు లేని ఫలాలు పొందొచ్చు?

జ. బహుస్థితిక ప్రజననం

26. ఆత్మపరాగ సంపర్కం జరగకుండా పుష్పాల్లోని ఏ భాగాన్ని పక్వానికి ముందే తీసివేయాలి?

జ. కేసరాలను

27. ఏ పద్ధతి ద్వారా వాంఛిత జన్యువులను పంట మొక్కల్లోకి జొప్పించడం జరుగుతుంది?

జ. జెనెటిక్ ఇంజనీరింగ్

28. చీడలు, పీడలు అదుపు చేయడానికి ప్రవేశపెట్టిన పద్ధతులు?

జ. క్వారంటైనో పద్ధతులు